MOVIE TIME


ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

05.10.2024
శనివారం
www.prajaswaramdaily.com



# ఆల్ఫా వస్తోంది

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్, శార్వరి వాఘులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఆల్ఫా'. బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను దర్శకుడు శివ్ రవైల్ తెరకెక్కిస్తున్నాడు. యశ్ రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ సినిమాను అదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు మేకర్స్. వచ్చే ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ సినిమా. మరి భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.





# గేమ్ ఛేంజర్ మెలోడీ సాంగ్

మెగా హీరో రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం గేమ్ ఛేంజర్. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో భారీగా వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు నెక్స్ట్ లెవల్లో ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన సాంగ్స్, పోస్టర్స్ ప్రేక్షకులను, మరీ ముఖ్యంగా మెగా అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఇటీవల విడుదలైన రా మచ్చా మచ్చా సాంగ్ యూట్యూబ్ లో సంచలనం సృష్టిస్తోంది. రికార్డ్ వ్యూస్ తో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలోనే గేమ్ ఛేంజర్ మూడో సాంగ్ గురించి అప్డేట్ ఇచ్చాడు మ్యూజిక్ డైరెక్టర్ తమన్. అక్టోబర్ లో మెలోడి సాంగ్ విడుదల చేస్తున్నాం. ప్రేక్షకులను ఈ పాట కట్టిపడేస్తుంది. అని రాసుకొచ్చాడు. దాంతో రామ్ చరణ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ఈ సినిమా డిసెంబర్ 20న విడుదల కానుంది.



# ఎన్టీఆర్-హృతిక్ మాస్ సాంగ్

యంగ్ టైగర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న లేటెస్ట్ మూవీ వార్ 2. ఇండియాస్ బిగ్గెస్ట్ మల్టీస్టారర్ గా వస్తున్న ఈ సినిమాను యాష్ రాజ్ సంస్థ నిర్మిస్తుండగా దర్శకుడు ఆయన ముఖర్జీ తెరకెక్కిస్తున్నాడు. స్పై థ్రిల్లర్ కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక తాజాగా ఈ సినిమా గురించి ఒక న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతోంది. అదేంటంటే ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ కాంబోలో ఒక మాస్ సాంగ్ ను తెరకెక్కిస్తున్నారట మేకర్స్. ఇందుకోసం భారీ సెట్ కూడా వేశారట. వైభవి మర్చెంట్ కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సాంగ్ సినిమాకే హైలెట్ గా నిలువనున్నాయట. ఆర్ఆర్ఆర్ నాటు నాటు కు మించి ఉండనుందట ఈ సాంగ్. ఇక ఎన్టీఆర్, హృతిక్ ఇద్దరు సూపర్ డాన్సర్స్ కాబట్టి అదే రేంజ్ లో మూమెంట్స్ కంపోజ్ చేశారట వైభవి. మరి భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న ఈ మాస్ సాంగ్ ఆడియన్స్ కు ఏ రేంజ్ కిక్ ఇస్తుందో చూడాలి.



# క్రేజీ ప్రాజెక్ట్‌లో శ్రీలీల

సౌత్ డాన్సింగ్ బ్యూటీ శ్రీలీల మరో క్రేజీ సినిమాలో ఛాన్స్ కొట్టేశారు. ఆకాశమే హద్దురా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకురాలు సుధా కొంగరా ప్రస్తుతం తమిళ స్టార్ శివ కార్తికేయన్ తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. విన్నూత కథతో పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కనున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే మొదలుకానుంది. అయితే ఈ సినిమాలో శివ కార్తికేయన్ సరసన హీరోయిన్ గా శ్రీలీలను ఫిక్స్ చేశారట మేకర్స్. ఆ పాత్రకు సంబంధించిన ఫోటో షూట్ కూడా ఇప్పటికే జరిగింది అని తెలుస్తోంది. త్వరలోనే ఈ విషయంపై అధికారిక ప్రకటన రానుంది. ఈ న్యూస్ తో శ్రీలీల ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. మరి ఈ సినిమా గనుక విజయం సాధిస్తే శ్రీలీల తమిళ ఇండస్ట్రీలో స్టార్ గా ఎదిగిపోవడం ఖాయం అనే చెప్పాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999